

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్
- గురజాడ వెంకట అప్పారావు

# జనస్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 18 | ఎడిటర్ : నరేష్ సాకె | వారసంచిక ( 08-11-2020 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## గ్రేటర్ వీర మహిళలతో తెలంగాణ జనసేన నేతల కీలక సమావేశం



తెలంగాణ ( జనస్వరం ) : గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తం అవుతోంది. ఇప్పటికే పలు డివిజన్లకు కమిటీల నియామక ప్రక్రియ పూర్తి చేసిన తెలంగాణ నాయకత్వం సన్నాహక సమావేశాలతో బిజీ బిజీగా ఉంది. వరుసగా రెండో రోజు GHMC పరిధిలోని డివిజనల్ కమిటీలతో పార్టీ నాయకులు భేటీ అయ్యారు. మంగళవారం ప్రశాసన్ నగర్ లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధిలోని వీర మహిళా నేతలతో పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పోలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్, ముఖ్య నేతలు రామ్ తాళ్లూరి, రామారావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగంలు ( వివరాలు 3 లో )

## చిత్రావతి ముంపు బాధితులకు అండగా ఉంటాం : జనసేన నాయకులు జయరామిరెడ్డి



అనంతపురం ( జనస్వరం ) : అనంతపురం జిల్లా తాడిమర్రి మండలం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామం మరి మేకలపల్లిలో జనసేన నాయకులు జయరాం రెడ్డి గారు పర్యటించి గ్రామ ప్రజలను పరామర్శించారు. ముంపు బాధితుల కష్ట నష్టాలను తెలుసుకొని మీకు జనసేన పార్టీ అండగా ఉంటుంది, మీ స్థితిగతులను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్ళి మీకు తగిన న్యాయం చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మిమ్మల్ని ఆదుకుంటామని భరోసా కలిపించారు. గాయపడిన బాధితుల్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించి, దెబ్బ తగిలిన చిన్నారి బాలుడిని R.D.T హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.

## చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ఫలితం రాదు

### - జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్



న్యూస్ ( జనస్వరం ) : గాజువాకలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన పదిహేడేళ్ళ బాలికపై ప్రేమోన్మాది దాడిచేసి హత్య చేసిన ఘటన ఎంతో బాధ కలిగించింది. ఆ విద్యార్థిని కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఆ ఆడబిడ్డ తల్లితండ్రులు, కుటుంబ సభ్యుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఈ ఘాతుకానికి ఒడిగట్టిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కొద్ది రోజుల కిందటే విజయవాడలో ఇంజనీరింగ్ విద్యార్థినిపై ఓ ఉన్మాది కత్తితో దాడి చేసి హత్య చేసిన దుర్మార్గాన్ని ఎవరం మరచిపోలేదు. ఇప్పుడు గాజువాకలోనూ అదే తరహా ఉన్మాదపు హత్య చోటు చేసుకోవడం దారుణం. ఇలాంటి దుర్మార్గాలకి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి. విద్యార్థినులు, యువతులు, మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్దిష్టంగా వ్యవహరించకూడదు. దిశ చట్టం చేశాం, దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశాం అని ప్రకటనలు చేసి ప్రచారం చేసుకున్న పాలకులు రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై ఏం సమాధానం చెబుతారు. చట్టాలు చేసేశామని చేతులు దులుపుకొంటే ఫలితం రాదు. ఆ చట్టం ఇప్పటికీ అమలులోకి రాకపోవడానికి కారణాలు ఏమిటో ప్రజలకు చెప్పాలి. ప్రచారాలతో ఫలితం రాదు అని గ్రహించాలి. అదే విధంగా యువతులకు,మహిళలకుఆత్మరక్షణమెళకువలు తెలపాలని పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి : వీర మహిళలు, జనసేన నాయకులు




కర్నూలు ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరుగుతున్న మహిళలపై వరుస అత్యాచారాలను ఖండిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతూ కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మొన్న వైజాగ్ లో 17 ఏళ్ల అమ్మాయి నిన్న చిత్తూర్ లో లో 6 ఏళ్ల అమ్మాయి ఇలా ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం. దిశ చట్టం పేరుకే కానీ చట్టం యొక్క అమలు ఏది అని కర్నూలు జిల్లా నాయకులు శ్రీ చింత సురేష్ బాబు గారు, జనసేన పార్టీ వీరమహిళ అనితశ్రీ గారు ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరమహిళ గంగావతి, శాంతి, రేణుక, మంజునాథ్, బజారి, సుధాకర్, నరసింహ, లక్ష్మన్న, ఆకెపోగు రాంబాబు, కొండల్, సతీష్ షబ్బీర్, కృష్ణ బాబు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన వృద్ధులను ఆదుకోవాలి : జనసేన నాయకులు మైలేరి మల్లయ్య



కర్నూలు ( జనస్వరం ) : ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్ళగడ్డ పట్టణంలో సద్దాం కాలనీలో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పేరుతో ప్రదీప్ అనే వ్యక్తి నడుపుతూ మెప్మా సంస్థ నుండి వచ్చే నిధులను మరియు ఆశ్రమంలో 35 మంది వృద్ధులను కొందరు పట్టణంలో భిక్షాటన చేపిస్తూ వారు తెచ్చిన డబ్బులను మరియు డోనార్స్ ఇస్తున్నటువంటి నిత్యావసర సరుకులను అంగళ్ళకు అమ్ముకుంటూ నిధులను పక్కదారి పట్టిస్తూ వృద్ధులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా కనీస అవసరాలైన టాయిలెట్లు కూడా లేకుండా నిర్వహిస్తున్నారు. వృద్ధులు వీటి మీద ప్రదీప్ ను ప్రశ్నిస్తే వారిమీద దాడి చేసి ఆశ్రమం నుండి గెంటి వేస్తున్నాడు. సంబంధిత అధికారి మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ మీద విచారణ చేపట్టి తక్షణమే చర్యలు ( వివరాలు 4 లో )

## టెక్కలి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కు మద్దతు తెలిపిన జనసేన టెక్కలి ఇంచార్జ్



శ్రీకాకుళం ( జనస్వరం ) : రెవెన్యూ డివిజినల్ కేంద్రం టెక్కలి లో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల న్యాయబద్ద మైన దీక్షకు టెక్కలి జనసేన ఇంచార్జి కణితి కిరణ్ జనసేన పార్టీ తరుపున తమ సంఘీభావం తెలియ జేశారు. టెక్కలి పంచాయతి పరిధిలో గల నలభై మంది పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలల బకాయిజీతాలు, సస్పెండ్ అయిన పారిశుద్ధ్య కార్మికుడు నాగవంశపు రఘు పై వెంటనే సస్పెన్షన్ ఎత్తి వేసి తనను వెంటనే విధులలోకి తీసుకోవాలని కణితి కిరణ్ డిమాండ్ చేశారు. అలానే పంచాయతి పరిధిలో గల ఏడుగురు పంపు ఆపరేటర్లకు గత ఏడు నెలలుగా జీతాలు అందలేదని వారు తెలియజేసారు. పంచాయతి పరిధిలో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్లు, సేనటరీ మేస్త్రి లు, ట్యాంక్ వాచర్ లు, పార్క్ వాచర్ లకు కూడా గత నాలుగు ( వివరాలు 3 లో )

## రాజధాని ప్రాంతంలో పర్యటించిన జనసేన నాయకులు



అమరావతి ( జనస్వరం ) : రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించిన జనసేన పార్టీ నాయకులు. కృష్ణాయపాలెం, మందడం, అనంతవరం,రాయపూడి, వెలగపూడి, తుళ్లూరు, పెద్దపరిమి తదితర రాజధాని గ్రామాల్లో రైతుల నిరసన శిబిరాలకు సంఘీభావం. అరెస్టయిన రైతుల కుటుంబాలకు, ఛలో గుంటూరు సందర్భంగా జరిగిన లాఠీఛార్జ్ లో గాయపడిన మహిళలకు పరామర్శ. అలాగే గుంటూరు జైల్లో ఉన్న రాజధాని రైతులను పరామర్శించేందుకు వెళ్లిన జనసేన నాయకులు శ్రీనివాసయాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్, పోతిన మహేష్, వెంకటేశ్వరరావు, రమాదేవి పాల్గొన్నారు.

## సంపాదకీయం

# తెలుగు ఎందుకో వెనుకబడిపోయింది...

తెలుగు లిపి ప్రాచీన బ్రాహ్మీ లిపి నుంచి ఉద్భవించింది. అశోకుని మౌర్య సామ్రాజ్యానికి సామంతరాజులుగా ఉన్న శాతవాహనులు బ్రాహ్మీ లిపిని దక్షిణ భారతదేశానికి తీసుకొచ్చారు. దక్షిణ భారత భాషలన్నీ మూలద్రావిడ భాష నుండి ఉద్భవించినా వాటి లిపులు మాత్రం బ్రాహ్మీ నుంచే పుట్టాయి. మౌర్యుల బ్రాహ్మీలిపిని పోలిన అక్షరాలు గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధస్తూపంలోని శాసనాల్లో లభించాయి. ఈ భట్టిప్రోలు లిపి నుంచే దక్షిణ భారతదేశ లిపులన్నీ పరిణామం చెందాయి. చారిత్రకంగా ఆంధ్ర శాతవాహనులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు తెలుగు, కన్నడ దేశాలను కలిపి పాలించడం వల్ల తెలుగు, కన్నడ భాషల లిపి ఉమ్మడిగా పరిణామం చెందింది. క్రీ.శ. ఐదో శతాబ్దం నాటికి ఈ భట్టిప్రోలు లిపి నుంచి పాత తెలుగు లిపి ఆవిర్భవించిందని పరిశోధకుల అంచనా.

ప్రాచీన తెలుగు లిపిలో ఖ, ఘ, ఛ, ఝ, థ, ఠ మొదలైన మహాప్రాణ అక్షరాలు లేవనీ, ఈ శబ్దాలు ఇండో- ఆర్యన్ భాషల ప్రజలు మాత్రం విరివిగా వాడేవారనీ, ద్రావిడ భాషల ప్రజలు ఈ శబ్దాలను సాధారణ వ్యవహారిక భాషలో అసలు వాడేవారు కాదనీ శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇప్పటికీ మన పల్లెల్లో ఈ మహాప్రాణ అక్షరాలను చాలామంది రోజువారీ పలుకుబడి భాషలో వాడకపోవడం మనం గమనించవచ్చు. నన్నయ కాలంలో సంస్కృత సాహిత్యం విరివిగా తెలుగులోకి అనువాదం అయినప్పుడు, ఈ సంస్కృత మహాప్రాణ శబ్దాలను తెలుగులో రాయడం కోసం ప్రత్యేకంగా తెలుగు లిపిలో అక్షరాలను రూపొందించారు.

నన్నయ పదకొండో శతాబ్దంలో రచించిన మహాభారతం తెలుగులో ఆదికావ్యమనీ, నన్నయ ఆదికవి అని చెప్పబడుతున్నది. అంతకు ముందు సాహిత్యం అసలే లేకుండా, ఉన్నట్టుండి ఇంత అద్భుతమైన, పరిపక్వమైన కావ్యం రచించడం అసాధ్యం కాబట్టి, నన్నయకు ముందే మరింత తెలుగు సాహిత్యం ఉండవచ్చని సాహిత్యకారుల అభిప్రాయం. పదహారో శతాబ్దంలో విజయనగర శ్రీకృష్ణదేవరాయల పాలనలో తెలుగు వైభవంగా వెలిగింది. ఎంతో సాహిత్యం సంస్కృతం నుంచి తెలుగు, కన్నడ భాషల్లోకి అనువాదం అయ్యింది. ఈకాలంలో వివిధ సాహితీ ప్రక్రియల్లో వెల్లువలా సృష్టించబడ్డ ఎంతో సాహిత్యం సాహిత్యాభిమానుల, విద్యావంతుల అభిమానాన్ని చూరగొనగలిగినప్పటికీ, సంస్కృత భాష ప్రభావం కారణంగా చాలా మటుకు గ్రాంథిక భాషలో ఉండడం వల్ల ప్రజాబాహుళ్యంలో ఎక్కువగా ప్రచారం పొందలేకపోయాయి. పల్లె ప్రజలకు, నిరక్షరాస్యులకు కూడా సులభంగా అర్థం అయ్యే విధంగా వాడుక భాషలో సరళమైన రీతిలో వెలువడ్డ వేమన పద్యాలు, బ్రహ్మంగారి సాహిత్యమూ, అన్నమయ్య, కంచెర్ల గోపన్న రాసిన కీర్తనలు ఇప్పటికీ ప్రజల ఆదరణ చూరగొంటున్నాయి.

మండలం అంటే ప్రాంతం. ఒక ప్రాంతంలో ఎక్కువమంది మాట్లాడే భాషని మాండలిక భాష అంటారు. మాండలిక భాషలన్నీ ప్రధాన భాషలోని వివిధ వ్యవహారికాలు మాత్రమే, అన్ని మాండలికాలూ కలిపితేనే ప్రధాన భాష అవుతుంది. ప్రతి భాషకీ మాండలిక భేదాలున్నట్టుగానే, తెలుగుకీ ఉన్నాయి.

సాహిత్యపరంగా తెలుగుతల్లి అంటే తెలుగు ప్రజల అమ్మగా చిత్రీకరించబడిన, ప్రజామోదం పొందిన చిహ్నం. తెలుగుతల్లి చాలా అందంగా చిరునవ్వుతో తెలుగు మహిళలకు అద్దం పట్టేలా ఉంటుంది. తెలుగు నేల ఎల్లప్పుడు పచ్చదనంతో నిండి తెలుగు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగు తల్లి ఆశిస్తున్నట్లుగా




తన ఎడమ చేతిలో కోతకొచ్చిన పంట ఉంటుంది. కుడి చేతిలో ఉన్న కలశం తెలుగు ప్రజల జీవితాలు మంచి మనసుతో నిండుగా కలకాలం వర్ధిల్లాలని, తెలుగు ప్రజలకు అవసరమైన వాటిని తెస్తున్నట్లుగా సూచిస్తుంది. ఈ దేవత తెలుగు వారి శైలిలో సాంప్రదాయ దుస్తులను ధరించి ఉంటుంది. ఈ తెలుగుతల్లిని ఆరాధించటం ద్వారా మానవాళికి అవసరమైన భాషా నైపుణ్యాలను అందిస్తుందని తెలుగు ప్రజలు భావిస్తారు. అందువలన తెలుగు ప్రజల జీవితాలలో తెలుగు తల్లికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క అధికారిక గీతం మా తెలుగు తల్లి. ఈ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి, 1942లో రచించారు.

2000 యేళ్ల నాటి చరిత్ర కలిగిన తెలుగు నేడు అధికార భాష అయినా అధికారికంగా తగ్గుముఖం పడుతుంది. భారత దేశంలోనే హిందీ తర్వాత తెలుగు ఎక్కువ మాట్లాడే భాషగా రెండవ స్థానంలో ఉంది.2011 లెక్కల ప్రకారం 7.4 కోట్ల జనాభాతో తెలుగు మాట్లాడే మాతృ భాష గా మొదటి స్థానంలో ఉందేది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాష గా తెలుగు 15వ స్థానంలో ఉంది. ప్రపంచ భాష గణాంకాల ప్రకారం 2020కి 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది మన తెలుగు. అతి ప్రాచీన భాషలలో సంస్కృతము, తమిళముల తో పాటు తెలుగు కూడా ప్రాచీన భాషగా 2008 అక్టోబర్ 31న భారత ప్రభుత్వం గుర్తించి తెలుగు ప్రాచీన చరిత్ర విలువ తెలిపింది. ఇద్దరు అన్నదమ్ములు లాంటి రెండు తెలుగు రాష్ట్రాలకు తెలుగు అమ్మ వంటిదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. నేడు తెలుగు నీరసించి పోతున్న తరుణంలో మనందరం తెలుగు విలువ చాటడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీనిలో ప్రధాన ప్రభుత్వం ప్రధాన పాత్ర వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

అమ్మ నాన్న ల ప్రేమ పేగు బంధం నుంచి మమ్మీ డాడీ అనే ఆంగ్ల అక్షరాల్లోకి, అత్తమామల ఆప్యాయత పిలుపుల నుంచి ఆంటీ అంకుల్ అనే కొత్త పదాల పద్ధతుల్లో ప్రాధాన్యత పెంచి ఆప్యాయత అనురాగాలు దూరమవుతున్న తెలుగువాడా అమ్మలాంటి కమ్మనైన తెలుగుని దరికి చేర్చి హక్కును చేర్చు.

కానీ చాలా సందర్భాల్లో తెలుగు భాష , తెలుగు లిపిని వాడకం తగ్గిస్తున్నారు అది మన సొంత రాష్ట్రంలోనే చూసి చాలా బాధనిపించింది. తెలుగు రాష్ట్రంలో ఉండి తెలుగు ని వాడకుండా చిన్న చూపు చూస్తున్నారు. తెలుగు ఒక భాష లానే కాకుండా అది మన సంస్కృతి, జీవన విధానం అని సాంప్రదాయమని తెలియజెప్పే వాళ్లు తెలుసుకునే వాళ్ళు ఎవరూ లేరు. ఇక విద్యా వ్యవస్థలో తల్లిదండ్రుల వరకు వచ్చేసరికి ఈ రోజుల్లో ఇంగ్లీష్ మీడియం ఒక ఫ్యాషన్ గా తయారయ్యి ఒకరిని చూసి ఇంకొకరు ఇంగ్లీష్ మీడియం అనే ఫ్యాషన్లో పడి తెలుగుని చాలా క్రిందకు తొక్కేస్తున్నారు. విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తెలుగును ఒక భాష లానే చూస్తున్నారు. తెలుగు గౌరవాన్ని తగ్గటానికి ముఖ్య కారణంగా నిలుస్తున్నారు. ఈ తరం వాళ్లలో చూసుకుంటే 60 శాతానికి పైన తెలుగు మాట్లాడతారు కానీ చదవడం రాయడం ఎవరికి రాదు. ఇది నాకు చాలా బాధ అనిపిస్తోంది. తెలుగు ఇంత దిగజారి పోవడానికి గల కారణం ప్రస్తుత ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు. కొన్ని విద్యా సంస్థల లో తెలుగు బోధన చేయకపోవడమే కాకుండా తెలుగు భాష మాట్లాడటం కూడా ఒక పెద్ద తప్పుగా చేసి. తెలుగు మాట్లాడే విద్యార్థులకు తెలుగు జరిమానా విధించడం వంటివి చేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అటువంటి విద్యాసంస్థలకి తోడుగా, అండగా నిలుస్తున్నారు. ఇటువంటివి ఎక్కువగా కొన్ని క్రిస్టియన్ మిషనరీ విద్యాసంస్థలు చేస్తున్నాయి.

దేశభాషలందు తెలుగు లెస్స శ్రీ కృష్ణ దేవరాయలు... మన తెలుగుని ఆ రోజుల్లో కొనియడితే ఈరోజు స్వరాష్ట్రంలోనే తెలుగుని దిగజారుస్తున్నారు. ఇదే విధానం మన తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూ పోతే కొన్ని సంవత్సరాల తర్వాత తెలుగు ఉండేదంట తెలుగు మాట్లాడే తర్వాత తెలుగు ఉండేదంట తెలుగు మాట్లాడే వారు అంట, అని ఇతర భాషల్లో చదువుకోవాల్సి వచ్చిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని చాలామంది పండితులు, కవులు, విద్యావేత్తలు తెలుగు కోసం పలు కార్యక్రమాలు చేపట్టిన, కొన్ని సంస్థలు నెలకొల్పిన వాటికి ఆధారం లేకుండా, ఉపయోగించుకునే వాళ్లు చాలా తక్కువగా ఉంటున్నారు. ముఖ్యంగా విద్యావ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు రావాలి, అదేవిధంగా తెలుగు ఒక భాష కాదు మన సంస్కృతి మన జీవన విధానం మన సాంప్రదాయం అన్ని విలువలు గుర్తుచేసే విధంగా అందరికీ తెలియ చెప్పాలి. ఎందరో మహానుభావులు రాసిన తెలుగు పుస్తకాలు, నవలలు, కథలు మరియు ముఖ్యమైన కొంతమంది మహానుభావుల జీవిత చరిత్రలు వీటన్నిటిని విద్యావ్యవస్థలో తీసుకురావాలి.

రాష్ట్ర ప్రభుత్వం కూడా తగు నియమాలు నిబంధనలు విద్యా వ్యవస్థలో మార్పులు చేసి తెలుగుని మెరుగైన స్థాయిలోకి తీసుకుని వెళ్లడానికి కృషి చేయాలి అంతేకానీ విద్యావ్యవస్థలో పూర్తి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి తెలుగుని చంపేందుకు ప్రయత్నించకూడదు. తెలుగు రాష్ట్రంలోనే ఉంటూ అమ్మలాంటి తెలుగుని రూపుమాపాలని చాలామంది చేస్తున్నా ప్రయత్నాలు మట్టిలో కలిసి వాళ్లు కూడా తెలుగుతల్లి ఆగ్రహానికి గురవుతారనడంలో సందేహం లేదు.

అంతే కాకుండా తెలుగు విలువ తెలిసేలా సామాజిక మాధ్యమాలలో కూడా తెలుగు కోసం తెలుగు యొక్క గొప్పదనం కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టి ఈ తరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆసక్తి కలిగించేలా స్ఫూర్తి కలిగించే విధంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం చాలా ఉంది. ప్రస్తుతం తెలుగుపై జరుగుతున్న నిరాదరణను స్వస్తి పలికి అమ్మ తెలుగు తల్లి కీర్తి వెలుగు అని చెప్పి ఆదరణ ఇవ్వడం ప్రతి ఒక్క ఆంధ్రుడి యొక్క బాధ్యత అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పూర్తి ఆంగ్ల మాధ్యమం సరికాదని, తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాల్లో విద్యా సంస్థలు నడపాలని హెచ్చరించడంతో పాటు విద్యాసంస్థల్లో ఎటువంటి మార్పులు, చేర్పులు రావాలో తెలియజెప్పారు. నైపుణ్య అభివృద్ధి అదేవిధంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి ముందుకు నడిపించే విధంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం 30 సంవత్సరాల తరువాత మార్పులు చేసిన నూతన విద్యావిధానం 2020 (NEP-20) లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి యొక్క సూచనలు సలహాలు తీసుకొని NEP-20 విద్యా విధానంలో అమలులోకి వస్తాయని తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సొంత మాతృ భాషల్ని దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యత కల్పించి 5లేదా8 వ తరగతి వరకు మాతృ భాషల్లో బోధన పద్ధతి నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అమెరికా, ఆస్ట్రేలియా వంటి పెద్ద పెద్ద దేశాల్లో కూడా తెలుగు మంచి ప్రాధాన్యత సంపాదించుకుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ విద్యావిధానం లో తెలుగు కూడా ప్రవేశపెట్టింది. తెలుగుని బతికించుకునే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుకుంటూ...

By
ప్రశాంత్ పోలకి ( జవాన్ )
ట్విట్టర్ ఐడి : @Prasanthpolaki

## గ్రేటర్ వీర మహిళలతో తెలంగాణ జనసేన నేతల కీలక సమావేశం

( మొదటి పేజీ తరువాయి )

సమావేశమయ్యారు. GHMC ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగే అంశంతో పాటు వీర మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. అందుకు సంబంధించి పార్టీ నాయకత్వం మహిళా నేతలకు పలు సలహాలు, సూచనలు చేసింది. గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు తామంతా సిద్ధంగా ఉన్నట్టు ఈ సందర్భంగా మహిళా నేతలు పార్టీ నాయకత్వానికి తెలియచేశారు. అలాగే జనసేన నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో కూడా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అలాగే జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

## ఓ సారూ మా గ్రామ రోడ్డును పట్టించుకోండి : సికబడి గ్రామ జనసైనికులు



విజయనగరం ( జనస్వరం ) : చాలా సంవత్సరాలుగా విజయనగరం జిల్లా సికబడి గ్రామం నుండి జియ్యమ్మవలస మండలం రోడ్లు బాగా అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే సికబడి నుండి మరువాడ రోడ్లు గుంత గుంతలుగా ఉండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. దీనిపై కురుపం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు మరమ్మత్తులు చేస్తారని సికబడి మరియు జియ్యమ్మవలస మండల జనసైనికులు కోరుచున్నారు. ఇప్పుడు ఉన్న నాయకులను ఒకటే అడుగుతున్నాం వాళ్ళు దీనిమీద నిబద్ధత తో చేస్తారా?? లేదా జనసైనికులు అందరూ కలిసి దీని మీద చర్యలు తీసుకుని ధర్నా చేయవలసిన పరిస్థితి ఉందని జనసైనికులు హెచ్చరించారు.

## ఎమ్మిగనూరు జనసేనపార్టీలో చేరిన 60 మంది యువకులు, గోనెగండ్ల మండల కమిటీ ఎంపిక




కర్నూలు ( జనస్వరం ) : ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది యువకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేఖగౌడ్ మాట్లాడుతూ రాజకీయాల్లో యువత ఆవశ్యకత ఎంతో కీలకమని పార్టీకి కీలకం యువశక్తినే పార్టీ శ్రమశక్తి అన్నారు. జరుగుతున్న అవినీతిపై ప్రశ్నించేతత్వం యువతతోనే సాధ్యమని ఎవరు సాహసించని విధంగా అత్యధిక స్థానాల్లో యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ జనసేనపార్టీ అని కొనియాడారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన యువతను గుర్తిస్తామని వాడ వాడలో జనసేన జెండా ఎగిరేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని అన్నారు. సమస్య ఏదైనా పరిష్కరించే మార్గం జనసేనకే సాధ్యమనేలా ప్రజలు గుర్తించేలా పనిచేద్దామని ప్రస్తుతం ఎక్కడ చూసినా భవననిర్మాణ కార్మిక రంగం చతికిలపడిందని అధిక వర్షాలకు రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందని కార్మికులకు ఇసుక కొరత తీర్చాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషిచేస్తు కొన్నిచోట్ల జరుగుతున్న అవినీతిపై పోరుకు సిద్ధం కావాలని అన్నారు. సేవా మార్గాల్లో అధినేత అడుగు జాడల్లో నడుస్తూ భావితరాల భవిష్యత్ కోసం పనిచేస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రతి జనసేన యువకుడు సైనికుడే అనేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపాశం, కైరవాడి, కులుమాల కున్నూరు గంజాహళ్లి, గ్రామాలకు చెందిన యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నష్టపరిహారం అందజేయాలని జోనల్ కమీషనర్ కు వినతి పత్రాన్ని అందించిన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజాలింగం



హైదరాబాద్ ( జనస్వరం ) : గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ రాధారాం రాజలింగం గారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో షేక్ పేట్ డివిజన్ లోని ముంపు ప్రాంతాల్లో వరద బాధితులకు నష్టపరిహారం అందజేయాలని జోనల్ కమీషనర్ ప్రావీణ్య గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే వరద బాధితులకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కమీషనర్ ప్రావీణ్య గారు మాట్లాడుతూ త్వరలోనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## టెక్కలి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కు మద్దతు తెలిపిన జనసేన టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్

జీతాలు అందడంలేదని వారు కణితి కిరణ్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన కిరణ్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి త్వరలోనే ప్రభుత్వం వారి బకాయిలు చెల్లించేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు శేఖర్, హరి, శ్యామ్, సాయి మహంతి పాల్గొన్నారు.

## జనసేన నాయకులు గజ్జల సాయి కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సమస్యలు : ఆదుకున్న కడప జనసేన నాయకులు



కడప ( జనస్వరం ) : కరోనా బారినపడి పోల్గొన్నప్పటికీ గుండె జబ్బు చేసి అనారోగ్యం తో బాధ పడిన టువంటి జనసేన పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జల సాయి తండ్రిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి జనసేన గల్ఫ్ NRI సేవా సంస్థ నాయకులు శెట్టిపల్లె వెంకట ప్రసాద్, శంకర్ గుంటూర్, తాళ్ళపాక హరికృష్ణ, ఆనంగి ప్రసాద్ గార్లు పంపించిన 5 వేల రూపాయల నగదు సహాయాన్ని అందించిన జనసేన పార్టీ నగర అధ్యక్షుడు మాలే శివ, లీగల్ సెల్ నాయకులు తోట బాలసుబ్రహ్మణ్యం గారు అందించారు. ప్రజలకు కష్టం అనగానే దూర దేశాలలో కష్టించి సంపాదించిన వారి సొంత సంపాదన పవన్ కళ్యాణ్ గారి ఆశయాల మేరకు ప్రజల కష్టాలు తీర్చడానికి ఉపయోగిస్తున్నటువంటి జనసేన గల్ఫ్ సేవా సంస్థ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇసుక వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి : జనసేన నాయకులు మైలేరి మల్లయ్య




కర్నూలు ( జనస్వరం ) : ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఇదే రోజున సంవత్సరం క్రితం భవన కార్మికులకు మద్దతుగ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు విశాఖపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారని, ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు అప్పులు చేసి తమ భార్యా పిల్లలను పోషించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నారు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో భవన మరియు ఇతర నిర్మాణాల పైన ఆధారపడి దాదాపు 15 వేల వరకు కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారు భవన నిర్మాణ కార్మికులు పనులకు వెళ్లాలంటే ఇసుక అవసరం ఇసుక కావాలని ఆన్లైన్ దగ్గరకు వారాల కొద్దీ తిరిగిన ఇసుక ఆన్లైన్ కావడం లేదు. అధికారులను అడిగితే ఇసుక స్టాక్ లేదు అని ఇసుక నీటిలో మునిగిందని ఆన్లైన్ పనిచేయడం లేదని అనేక కుంటిసాకులతో కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక 7500/లభించేది రెండు నెలల నుండి ఇసుకనే దొరకటం లేదు. ఇదే అదునుతో దళారులు ట్రాక్టర్ ఇసుక 12,000/ బ్లాక్ లో అమ్ముతున్నారు. సామాన్యుడు బ్లాక్ లో ఇసుక కొనలేక ఇల్లు కట్టుకోలేక మధ్యలోనే ఆపేసారు. ప్రభుత్వము వెంటనే భవన నిర్మాణ కార్మికులను దృష్టిలో ఉంచుకొని ఇసుక ఇసుక స్టాక్ నిలువ వుంచి ఒక్కరోజులోనే ఇసుక ఆన్లైన్ బుక్ అయి కార్మికులకు మరుసటి రోజే అందుబాటులోకి రావాలి అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే గారు కూడా ఈ సమస్య పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆంజనేయులు, నరేంద్రయాదవ్, వెంకట సుబ్బయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్స్ తెరిచి పిల్లల్ని ప్రమాదంలోకి నెట్టేశారు : జనసేన నాయకులు కంచన శ్రీకాంత్



కువైట్ ( జనస్వరం ) : వైసీపీ ప్రభుత్వ అహంకార పూరిత, అనాలోచిత నిర్ణయాలకు పరాకాష్టగా నిలిచేది పాఠశాలలు తెరవడమే. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా అని అడిగితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా ఇచ్చిన నివేదికలో రాష్ట్రంలో కోవిడ్ తీవ్రత ఉంది... ఆ పరిస్థితులు చక్కబడిన తరవాతే ఆలోచిస్తాం అన్నారు. అలాంటిది స్కూల్స్ ఎలా తెరిచారో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఆదిమూలపు సురేశ్ గారు సమాధానం చెప్పాలని అన్నారు. స్కూల్స్ తెరవమని ప్రభుత్వాన్ని ఎవరు కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇంకా స్కూల్స్ తెరవవద్దు అని చెప్పింది. కేంద్రం సూచనల్లోని ఇచ్చిన కొన్ని వెసులుబాట్లను చూపిస్తూ వైసీపీ ప్రభుత్వం స్కూల్స్ తెరిచి పిల్లల్ని ప్రమాదంలోకి నెట్టివేసింది. ఈ ప్రభుత్వానికి ప్రచార యావ పరాకాష్టకు చేరినట్లుగా ఉంది. తాము చేపట్టిన నాడు నేడు కార్యక్రమం ప్రచార చిత్రాల కోసం స్కూల్స్ తెరిచారేమో అనిపిస్తోంది. స్కూల్స్ కి పూర్తిస్థాయిలో శానిటైజర్లు, మాస్కులు ఇవ్వకుండా విద్యార్థులను రమ్మనడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియచేస్తోంది. యూరోప్ దేశాల్లో కరోనా సెకండ్ వేవ్ మొదలైంది. మన దేశానికి కూడా ఆ ముప్పు ఉంది అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి కోరుకొంటున్నానని తెలిపారు. వారికి జరగకూడనిది ఏదైనా జరిగితే విద్యాశాఖ మంత్రి శ్రీ ఆదిమూలపు సురేశ్ బాధ్యులవుతారన్నారు. పాఠశాలలు తెరిచిన నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని జనసేన పార్టీ తరఫున కువైట్ లో ఉంటున్న జనసేన నాయకుడు కంచన శ్రీకాంత్ డిమాండ్ చేసారు.

## నిరాశ్రయులైన వృద్ధులను ఆదుకోవాలి : జనసేన నాయకులు మైలేరి మల్లయ్య

( మొదటిపేజీ తరువాయి )

చర్యలు తీసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గారికి సిటీ మేనేజర్ శోభా రాణి గారికి ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయటం జరిగింది. వెంటనే ప్రదీప్ మీద విచారణ చేపట్టి చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున జనసేన పార్టీ తరపున మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య రాజారామ్ అక్బర్ మోహన్ దస్తగిరి బాష మహబూబ్ బాష పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గం కొంగ సింగి గ్రామంలో సమస్యలపై జనసేన నాయకుల ఆరా!!



నర్సీపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గొలుగొండ మండలం కొంగ సింగి గ్రామంలో పర్యటించి పలు సమస్యలపై ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్నటువంటి పలు సమస్యలపై ప్రత్యక్షంగా పర్యవేక్షించి జనసైనికుల ద్వారా ఆయా గ్రామాలలో ఎవరికైతే సంక్షేమ పథకాలు అందటం లేదు మరియు ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులు ఏమి చేస్తున్నారో ఇటువంటి విషయాలపై గ్రామాల్లో ఉన్నటువంటి సచివాలయం వద్దకు వెళ్లి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే దిశగా జనసైనికులు కృషిచేయాలని అని అన్నారు. గ్రామం లో ఉన్నటువంటి అంగన్వాడీ పోస్టుల భర్తీలో మా ఊర్లో నివసిస్తున్న అటువంటి ఏ ఆసరా లేని వ్యక్తికి కాకుండా వేరే ఊరు వారిని ఎంపిక చేసేందుకు స్థానిక నాయకులు అధికారులు ఆ ఉద్యోగం కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణం : రాజంపేట జనసేన నాయకులు




కడప ( జనస్వరం ) : రైతులపట్ల ప్రభుత్వవైఖరి దారుణంగా మారిందని జనసేన నాయకులు ఎద్దల పవన్ బాబు, బీ రాజేష్‌లు అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అమరావతి ప్రాంత రైతులపై చేస్తున్న దాడులు, అక్రమ కేసులు ఎంతవరకు సమంజసమన్నారు. రైతుల చేతుళ్ళకు సంకెళ్ళువేని తీసుకువెళ్ళడం ఎక్కడ చట్టంలో ఉందన్నారు. రైతులు ఏ తప్పు చేశారని వారిపట్ల ఇంతకఠినంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శాంతియుత వాతావరణంలో రాజధానికోసం ఉద్యమాలు చేస్తున్న రైతులు, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడటం, అక్రమ కేసులు 'బనాయించడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వారిని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. గాజువాకలో జరిగిన సంఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించి బాధితుల కుటుంబాలకు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజధాని ప్రాంత మహిళల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉద్దండంవెంకటేష్, కే సుబ్బరాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను పట్టించుకోవాలని కోరుతున్న రామచంద్రాపురం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్ర శేఖర్



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నుండి కాకినాడ వెళ్ళే రోడ్డు మార్గంలో ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. ఇంత వరకూ గత, నేటి ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు. తుఫాను వచ్చినప్పుడు హాస్పిటల్ కి వెళ్ళామంటే వైద్యం చేసే దారి లేదు. చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని అత్యవసరంగా ఈ రోడ్లుకు మరమ్మత్తులు చేస్తే బాగుంటుంది. కొత్త రోడ్లు వేయవలసిన పనిలేదు ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేసినా చాలు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి చనిపోతే సమాధానము ఎవరు చెప్పటం లేదు అని ఆవేదన తెలియజేశారు పోలిశెట్టి చంద్ర శేఖర్ గారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రభుత్వాలు ఉన్నాయా..? లేవా? నాయకులు ఉన్నారా? లేరా? అని ప్రశ్నించారు. ప్రజలకు ఏ విధంగా కూడా ప్రజల సమస్యలు పరిష్కరించడం గాని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం గాని ఏ కార్యక్రమాల్లోనూ ముందుండటం లేదు. ఇదే మార్గంలో చాలా మంది వైసీపీ టిడిపి నాయకులు తిరుగుతున్నారు కానీ, గుంతలు కనపడటం లేదు. వాళ్ళకి ముట్టే లంచాలు తప్ప వాళ్ళకి రోడ్లమీద ధ్యాసే లేదు. మంత్రిగారు ఉండే నియోజకవర్గంలో కూడా రోడ్లు బాగా లేకపోవడం అనేది హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు. ఇప్పుడు ఉన్న నాయకులను ఒకటే అడుగుతున్నాం వాళ్ళు దీనిమీద నిబద్ధత తో చేస్తారా?? లేదా జనసైనికులు అందరూ కలిసి దీని మీద చర్యలు తీసుకుని ధర్నా చేయవలసిన పరిస్థితి ఉందని రామచంద్రపురం నియోజకవర్గం మంత్రి గారికి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం జనసేన నాయకులు బంగారాజు గారు, సంపత్, రాంబాబు నాయుడు, జడ్డు సతీష్, కాళ్ళ ప్రసాద్, మద్దా ప్రసాద్, తదితర రామచంద్రపురం నియోజకవర్గం జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## గాజువాకలో వరలక్ష్మి మరణానికి కారణమైన వారిని శిక్షించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




విశాఖపట్నం ( జనస్వరం ) : గాజువాక శ్రీనగర్ కాలనీలో, ఒక మైనర్ బాలిక దారుణ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఆ మైనర్ బాలికను అతి హింసాత్మకంగా దాడి చేయడం జరిగింది. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు 65వవార్డు జనసేన బీజేపీ కార్పొరేటర్ అభ్యర్ధి అయినటువంటి శ్రీమతి రెయ్యి రత్న గారు మరియు వీర మహిళలు విద్యార్థులతో అందరూ తో కలిసి ఈరోజు బీసీరోడ్డు కాకతీయ కూడలి వద్ద వరలక్ష్మి కి మద్దతుగా వరలక్ష్మి చావు కి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించి ఉరి తీయాలి అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం రెయ్యి రత్న మాట్లాడుతూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి, వారికి న్యాయం జరిగే వరకు పవన్ కళ్యాణ్ గారు అండగా ఉంటారని తెలియచేసారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా, హోమ్ మినిస్టర్ మహిళగా ఉన్నటువంటి మన రాష్ట్రంలో ఆ మైనర్ బాలికను అతి దారుణంగా చంపబడినా కూడా, ఇంతవరకు హత్య చేసినటువంటి వారిపైన చర్యలు చేపట్టకపోవడం చాలా దురదృష్టకరం. ఎటువంటి ఒత్తిళ్లకి లొంగకుండా కఠినమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరుపున కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంటూరు మూర్తి గారు, 62వవార్డు వార్డ్ బీజేపీ అభ్యర్ధి ములకలపల్లి ప్రకాష్ అడ్వకేట్ కళావతి గారు, 64వవార్డు జనసేన నాయకులు ఎరిపిల్లి నూకరాజు, ములకపల్లి వంశీ, వార్డ్ జనసైనికులు ఢిల్లీ జగదీష్, సత్యం, శ్యామ్, జనసైనికులు, విద్యార్థులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళండి : జనసేన వీరమహిళ పాలవలస యశస్వి



విజయనగరం (జనస్వరం) : విజయనగరం 27 వ డివిజన్ జనసేన కార్పొరేట్ అభ్యర్థిని లోపింటి రామలక్ష్మి గారి ఇంటివద్ద జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్ సమావేశానికి ముఖ్యఅతిథి గా విజయనగరం జనసేన ఇంచార్జ్, జనసేన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలు శ్రీ మతి పాలవలస యశస్వి గారు పాల్గొన్నారు. యశస్వి గారు మాట్లాడుతూ జనసేన ను వార్డు స్థాయి నుంచి బలోపేతం చేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు ఏ సమస్య వచ్చిన జనసేన ముందు ఉంటుందని, స్థానికంగా నిలబడ్డ కార్పొరేట్ అభ్యర్థిని లోపింటి రామలక్ష్మి గారిని గెలిపించాలని కోరారు. 27 వ డివిజన్ ప్రజల సమస్యల పై జనసైనికులకు పలు సూచనలు, సలహాలు అందించారు. త్యాడ రామక్రిష్ణ రావు(బాలు) మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మే ప్రసక్తే లేదని, ఇప్పుడు ప్రజల కు ఏ సమస్య వచ్చిన జనసేన ఒక్కటే గుర్తు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు నుంచి సుబ్బాయిగూడెం వెళ్లే రహదారి మార్గాన్ని మరమ్మత్తులు చెయ్యాలి : జనసేన బాడిశ మురళీకృష్ణ



కృష్ణా ( జనస్వరం ) : పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామం నుంచి సుబ్బాయిగూడెం వెళ్లే రహదారి మార్గాన్ని జనసేన పార్టీ నాయకులు బాడిశ మురళీకృష్ణ బృందం రహదారిని సందర్శించారు. పెనుగంచిప్రోలు నుంచి సుబ్బాయిగూడెం వెళ్తున్న రహదారి మొత్తం గుంతలతో కూరుకుపోయి వాహనదారులకు చాలాఇబ్బందికరంగామారింది.ఇంతకుముందు మరమ్మత్తులు చేసాము అని చెప్పుకుంటున్న గుంతల దగ్గర తూ.. తూ.. మంత్రంగా రెండేసి బొచ్చలు కంకర పోసినారు. అది ఈ మధ్య కురిసిన వర్షాలకు కంకర మొత్తం వరదకి కొట్టుకు పోయి మరి దారుణంగా తయారైంది. రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న వాహనదారులు వాహనాలు క్రిందపడి గాయాలపాలవుతున్నారని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు అని అన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత అనుకున్న ప్రయోజనం ఉండదని ముందుగానే ప్రభుత్వం దృష్టి పెట్టి ఈ రహదారిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### జనసేన తెలంగాణ విభాగానికి సంస్థాగత కమిటీలు

తెలంగాణలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళడానికి రాష్ట్రస్థాయిలో యువజన, విద్యార్థి, మహిళా విభాగాలను ఏర్పాటు చేయాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించారు. ఇందులో భాగంగా విద్యార్థి, యువజన కమిటీలను నియమించారు. కమిటీల ఎంపిక బాధ్యతను చేపట్టిన శ్రీ బి. మహేందర్ రెడ్డి (జనసేన ఉపాధ్యక్షులు), శ్రీ ఎన్. శంకర్ గౌడ్ ( జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్), శ్రీ రామారావు (జనసేన తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ), శ్రీ రామ్ తాళ్ళూరి (జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు) బృందం తమ నివేదికను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అందచేసింది. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ లో వకీల్ సాబ్ షూటింగ్ స్పాట్ లో ఈ బృందం శ్రీ పవన్ కళ్యాణ్ గారితో భేటీ అయింది. వారిచ్చిన నివేదికలను పరిశీలించి విద్యార్థి, యువజన విభాగాల కమిటీలను, సాంస్కృతిక విభాగం కార్యదర్శి నియామకానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 50 డివిజన్లకు కమిటీలను నియమించారు. జనసేన పార్టీ తెలంగాణ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా శ్రీ టి.సంపత్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎమ్.రామకృష్ణ యువజన విభాగం అధ్యక్షుడిగా శ్రీ వి.లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్.కిరణ్ కుమార్, సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా శ్రీ దుంపటి శ్రీనివాస్ నియమితులయ్యారు.

### ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారామా?

అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం... ఏమిటీ పశువాంఛ? ఎక్కడికి పోతోంది మన సమాజం? చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని రాయలపేటలో నిన్న సాయంత్రం జరిగిన ఈ సంఘటన గురించి వినడానికే జుగుప్స కలుగుతోంది. ఆ పసిదాని పరిస్థితి ఊహించుకుంటే గుండెలు భారంగా మారిపోతున్నాయి. మృగాడి పైశాచికత్వానికి బలైపోయిన ఆ అభాగ్యురాలు ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఆసుపత్రికి వచ్చే సమయానికి అధిక రక్తస్రావం వల్ల ఆ పాప పరిస్థితి దయనీయంగా ఉందని పలమనేరు ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు చెబుతున్న వీడియో చూసినప్పుడు కలిగిన ఆవేదన మాటలకు అందనిది. ఆడుకోవడానికి పొరుగింటికి వెళితే 26 ఏళ్ల మానవ మృగం ఆ పసిదానిని కబళించి వేసింది.

ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ లో ఆడపిల్లలపై వరుసగా అకృత్యాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న గాజువాకలో 17ఏళ్ల బాలికను ప్రేమ పేరుతో గొంతు కుత్తుకను ఒక రాక్షసుడు కోసేసి ప్రాణాలు తీశాడు. విజయవాడలో ఇంజనీరింగ్ విద్యార్థిని తేజస్విని ప్రాణాలను ఆమె ఇంట్లోనే ఒక మృగాడు హరించివేశాడు. విజయవాడలోనే ప్రేమించడం లేదని ఒక నర్సును మరో దుర్మార్గుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. రాష్ట్రంలో ఈ ఏడాదిలో మొదటి ఆరు నెలల్లో 584 అత్యాచారం కేసులు నమోదు అయ్యాయి. నిర్భయ, దిశ వంటి చట్టాలు ఉన్నా ఆడపడుచులపై ఎందుకు దాడులు జరుగుతున్నాయి? ఎప్పుడో పడే శిక్షలకు దుష్టులు భయపడడం లేదా? అందువల్లే నేరం చేయాలంటేనే భయపడే శిక్షలు రావాలి. అవి బహిరంగంగా అమలుకావాలి. దీనిపై మేధావులు, సామాజికవేత్తలు, మహిళా సంఘాలు గళం విప్పాలి. లేని పక్షంలో అమాయకులైన ఆడపిల్లలు బలైపోతూనే వుంటారు. రాయలపేట సంఘటనలో దోషిని కఠినంగా శిక్షించాలి. ఆ బాలిక తల్లిదండ్రులకు తగిన పరిహారం అందించాలి. ఆ పసిబిడ్డ కోలుకునే వరకు ప్రభుత్వం అండగా ఉండాలి. మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

### ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

మనకంటూ ఒక రాష్ట్రం, ఒక ప్రభుత్వం ఉన్నప్పుడే మనవారి జీవితాలు బాగుపడతాయని తలచి ఆంధ్రప్రదేశ్ అవతరణకు పాటుపడిన త్యాగమూర్తులకు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రణామాలు చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలనుతృణప్రాయంగా ధారపోసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి నీరాజనాలు అర్పిస్తున్నాను తెలుగుజాతి అభివృద్ధి, తెలుగు ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ నవంబర్ 1న నాటి ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆవిష్కరించారు. ఏ లక్ష్యాలను ఆశించి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయిందో ఆ లక్ష్యాలు సాధించి వాటి ఫలాలు ప్రజలకు అందించినప్పుడే నాటి త్యాగమూర్తుల ఆశయం సిద్ధిస్తుంది. వారి ఆశయసిద్ధికి ఆంధ్రప్రదేశ్ లోని ప్రతీ ఒక్కరు కృషి చేయాలని త్రికరణశుద్ధిగా మనవి చేస్తున్నాను. కుల, మత ప్రాంతాలకు అతీతంగా అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని, తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లో తెలుగు భాష పరిఢవిల్లాలని, తెలుగుకు పట్టం కట్టాలని కోరుకుంటున్నాను. ఈ అవతరణ దినోత్సవ శుభ తరుణాన నా తరపున, జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

### జనసేనాని మెట్రో ప్రయాణం

జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం ఉదయం హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణంచేశారు. మాదాపూర్ మెట్రో స్టేషన్ నుంచి మియాపూర్ వరకు ప్రయాణించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వకీల్ సాబ్ షూటింగ్ నిమిత్తం మియాపూర్ వెళ్లారు. సాధారణ ప్రయాణికుడిలా మెట్రో స్టేషన్ లో చెకింగ్ ప్రక్రియను, ఎంట్రీ విధానాన్ని పాటించారు. ఈ మెట్రో ప్రయాణంలో భాగంగా అమీర్ పేట స్టేషన్లో ట్రైన్ మారారు. ఈ సందర్భంలో తోటి ప్రయాణికులతో సంభాషించారు. మియాపూర్ వెళ్లే ట్రైన్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి పక్కన ద్రాక్షారామం, సత్యవాడ ప్రాంతాలవారు కూర్చున్నారు. ద్రాక్షారామం చెందిన శ్రీ చిన సత్యనారాయణ అనే రైతుతో మాట్లాడారు. పంటల గురించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీ చిన సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవలి వర్షాలకు వ్యవసాయం బాగా దెబ్బతింది అని చెప్పారు. తమ ప్రాంతంలోనూ, కుటుంబంలోనూ చాలామంది మీ అభిమానులు ఉన్నారు.. ఈ ప్రయాణంలో మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉంది అని ఆనందం వ్యక్తం చేశారు. మెట్రో ట్రైన్ ప్రయాణం తనకు మొదటిసారి అని ఆ రైతు చెప్పగానే పవన్ కళ్యాణ్ గారు నవ్వుతూ మీకే కాదు నాకు కూడా మెట్రో ప్రయాణం ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ ప్రయాణంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంట చిత్ర నిర్మాత శ్రీ దిల్ రాజు ఉన్నారు.

### జనసేన తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీ వి.వి.రామారావు

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖకు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీ వి.వి.రామారావుని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పలు విభాగాలకు కమిటీలను నియమిస్తున్నారు. ఆ క్రమంలో పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాధ్యతలను శ్రీ రామారావుకి అప్పగించారు. శ్రీ వి.వి. రామారావు పార్టీపై అభిమానంతో, శ్రీ పవన్ కల్యాణ్ గారిపై ఉన్న విశ్వాసంతో పార్టీకి సేవలందిస్తున్నారు. కెనడా ప్రభుత్వానికి సీనియర్ ఐ.టీ కన్సల్టెంట్ గా ఉద్యోగం చేశారు. 2018లో రాజీనామా చేశారు. హైదరాబాద్ లో పలు పరిశ్రమల్లో కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్నారు. విద్యార్థి దశలో విద్యార్థి సంఘాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

### ఏపీలో పాఠశాలలు తెరిచి చిన్నపిల్లల్ని కరోనా బారిన పడేస్తున్నారు : అంకిపల్లి అఖిల్



కడప ( జనస్వరం ) : ప్రపంచ దేశాలు కరోనా మహమ్మారి భయంతో భయపడుతూ మరోసారి లాక్ డౌన్ విధించే నేపథ్యంలో ఉంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో పాఠశాలను తెరిచి పసిపిల్లలు బడికి రావాలి అని చెప్పి బడికి వచ్చే పిల్లల తల్లిదండ్రుల దగ్గర మీరు కరోనా బారిన పెడితే మాకు ఎటువంటి సంబంధం లేదని ఒక పత్రం పైన సంతకం పెట్టించుకొని వారిని ఇబ్బంది పెడుతున్నారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఇంకా కొద్ది రోజులు పాఠశాలను మూసివేసి పిల్లలను సురక్షితంగా చూసుకోవాలి అని చెప్పాల్సిన ప్రభుత్వమే, ఇప్పుడు బడులు తెరచి పిల్లలు ఇబ్బంది పెట్టడం మంచిది కాదని రైల్వే కోడూరు జనసేన పార్టీ యువ నాయకులు అంకిపల్లి అఖిల్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు తెరచిన మొదటిరోజే చిత్తూరు జిల్లాలో చాలామంది విద్యార్థులు కరోనా బారిన పడటం జరిగింది. అదేవిధంగా నిన్నటికి నిన్న కడప జిల్లా పాఠశాలలో పరీక్షలు నిర్వహించగా అక్కడ విద్యార్థులు కరోనా బారిన పడినట్టు తెలిసింది రాష్ట్రంలో అనేక చోట పాఠశాలల్లో పిల్లలకి కరోనా బారిన పడుతున్నారని అలా పడకుండా ఉండాలంటే ప్రభుత్వం ఇంకా కొద్ది రోజులు కరోనా మహమ్మారి కి మందు వచ్చేవరకూ పాఠశాలను మూసివేసి పిల్లల్ని సురక్షితంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని అధికారులను విన్నవించుకుంటున్నాము అని రైల్వే కోడూరు జనసేన పార్టీ యువ నాయకులు అంకిపల్లి అఖిల్ తెలియజేశారు.

## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కుసుమపూడి ( జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి )

- ‘ప్రభుత్వాల అసమర్థత, ప్రజల నిర్లక్ష్యం’ కరోనా వైరస్ కి బలం, కార్పొరేట్ ఆసుపత్రులకు వరంగానూ’ మారింది. తగు జాగ్రత్తలు తీసుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు.
- పథకాల పేరుతో పది రూపాయలు ఎకౌంటులో వేసినట్లు వేసి... నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఫైన్లు పెంచి వంద రూపాయలు జనాల జేబుల్లోంచి లాగేసుకోవడమే.. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ‘జేబు కొట్టుడు’ పథకం...

### తుంగభద్ర పుష్కరాలకు పవన్ కళ్యాణ్ ఆహ్వానించిన మంత్రాలయం మఠం మఠాధిపతి సుభుదెంద్రతీర్థ స్వామీజీ



కర్నూలు ( జనస్వరం ) : పన్నెండేళ్ళకోసారి వచ్చేది పుష్కరం. పవిత్ర తుంగభద్ర నదికి పుష్కరాలు శ్రీ శార్వరి నామ సంవత్సరంలో జరుగనున్నాయి. 2008లో ఈ నదికి పుష్కరాలు జరిగాయి. మళ్ళీ 12 ఏళ్ళతర్వాత 2020 నవంబరు 20 నుంచి డిసెంబరు ఒకటి వరకూ తుంగభద్రమ్మకు పుష్కరాలు జరుగనున్నాయి. తుంగభద్ర నది ఆంధ్రప్రదేశ్‌లో రెండే జిల్లాల గుండా ప్రవహిస్తుంది కాబట్టి తుంగభద్ర పుష్కరాలు కేవలం ఈ రెండు జిల్లాలలో తుంగభద్ర తీరాన ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లాలో 17 ఘాట్లను, మహబూబ్ నగర్ జిల్లాలో 5 ఘాట్లను ప్రభుత్వం ఏర్పాటుచేసి పుష్కర సమయంలో వచ్చే భక్తులు, యాత్రికులకు సౌకర్యాలను కల్పించింది. ఈ పుష్కరాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది జనసందోహం రానున్నారు.

జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారిని తుంగభద్ర పుష్కరాలకు ఆహ్వానించిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మఠాధిపతి శ్రీ సుభుదెంద్రతీర్థ స్వామీజీ. నవంబర్ 20 నుండి తుంగభద్రా నది పుష్కరాలు జరగనున్నాయి.

## పెచ్చుమీరుతున్న అధికార పార్టీ ఆగడాలు : జనసేన నాయకులు క్రాంతి కుమార్



అనంతపురం ( జనస్వరం ) : అనంతపురం జిల్లా మరిమేకల గ్రామంలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామంలో పరిహారం చెల్లించకుండానే అధికారులు ఇళ్లను కూల్చివేస్తున్నారు. అక్కడి అధికారులు ఒక ఇంట్లో మనుషులు ఉండగానే ఇంటిని కూల్చేశారు. ఆ ఇంట్లో ఉన్న మనుషులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. ఈ ఘటనలో మూడేళ్ల చిన్నారి మరియు ఒక వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆ చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తున్న జనసేన పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి గారిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీనిని హౌస్ అరెస్ట్ అనేదానికంటే అధికార పార్టీ నాయకుల నియంతృత్వ పాలన చేస్తున్నారు అని అనచ్చు. అధికార పార్టీ నాయకుల వైఖరేమిటో అర్థమవుతోంది. అధికార పార్టీ నాయకులకు నాది ఒకటే ప్రశ్న.... మీరు ప్రజలకు న్యాయం చేయకుండా, ప్రతిపక్షాన్ని ప్రజల్లోకి వెళ్లనీయకుండా ఏం చేద్దాం అనుకుంటున్నారు? 151 సీట్లు వచ్చినాయి కదా అది మీ పార్టీ గొప్పతనం అని మీరు అనుకుంటున్నారు. కానీ మీకు అన్ని సీట్లు రావడానికి కారణం అప్పట్లోని అధికార పార్టీ TDP నాయకుల అధికార దుర్వినియోగం వల్ల ప్రజలు అసహనంతో మీ పార్టీకి ఓట్లు వేశారు. మీరు కూడా వారి లాగే అధికారాన్ని దుర్వినియోగం చేస్తే భవిష్యత్తులో మీ పార్టీ పరిస్థితి కూడా అదే అని మర్చిపోకండి. కాబట్టి నేను చెప్పొచ్చేది ఏమంటే మీరు అధికార దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకుల్ని ఇలా దౌర్జన్యంగా హౌస్ అరెస్ట్ లు చేయించడం ఒక దుశ్చర్య. దీన్ని మా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటినుంచైనా ఇలాంటి చర్యలు మానుకోండి. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం, పునరావాసం, భృతి ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాతే ముంపు గ్రామాల వారిని ఖాళీ చేయించాలి. చిత్రావతి ముంపు బాధితుల పై మానవత్వం చూపించండి అని చెన్నేకొత్తపల్లి జనసేన నాయకులు ఇటికోటి క్రాంతి కుమార్ అన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తాడేపల్లిగూడెం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లి గూడెం ( జనస్వరం ) : తాడేపల్లిగూడెం ఆకుతీగపాడు గ్రామంలో ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించిన జన సైనికుడు దాసం జయచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్. అతి చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధితో మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి జనసేన కుటుంబం అండగా ఉంటుందని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దాసం జయచంద్ర కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం జనసేన అధ్యక్షులు పుల్లాబాబి, అధికార ప్రతినిధి కొనగల హరనాథ్, మండల కార్యదర్శి ఆకుల నాని, గూడెం జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తన పల్లి కాశి, కోశాధికారి గుండు మోగుల సురేష్ కార్యదర్శి మద్దాల మణికుమార్, ఆకుతీగ పాదుగ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్దులకు వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయండి : జనసేన నాయకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ప్రభుత్వం అందజేస్తున్న వృద్ధాప్య పెన్షన్లను అర్హులైన అనేకమంది వృద్ధులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సబ్ కలెక్టర్ సూరజ్ గనోరెకు జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు వినతపత్రం అందజేశారు. టెక్కలి మేజర్ పంచాయతీ నందు గొడగల వీధికి చెందిన, అంగవైకల్యం, మానసిక వ్యధలతో బాధపడుతున్న ఐదుగురు వృద్దులను సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చెంతకు తీసుకెళ్లి వారితో తమ మొర విన్నవించారు. అందరితో స్వయంగా మాట్లాడిన కలెక్టర్ వారికి పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీని ఇచ్చారు. అలాగే వారికి త్వరలోనే పెన్షన్లు అందేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసుపురెడ్డి సోమేశ్, రాయి సునీల్, బొడ్డేపల్లి వెంకటేష్, హనుమంత దిలిప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ సమావేశాలకు దేవాలయాలను వాడుకోవడం సిగ్గుచేటు : జనసేన నాయకులు సి. కృష్ణయ్య



తిరుపతి ( జనస్వరం ) : హిందూ దేవాలయంలో పవిత్రమైన కనకదుర్గమ్మ ఆలయంలో దేవాలయంలో కార్యనిర్వహణ అధికారి మరియు మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, దేవస్థానం బోర్డు చైర్మన్ కలిసి వైసీపీ కార్పొరేటర్ల సమావేశం ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఒక దేవాలయంలో మీరు పార్టీ కి సంబంధించిన కార్యకలాపాలుచెయ్యటం ఎంత వరకు సమంజసం అని మేము ప్రశ్నిస్తున్నాము అని తిరుపతి జనసేన నాయకులు సి. కృష్ణయ్య ప్రశ్నించారు. అలా చెయ్యవచ్చునని మీరు సమర్థించుకుంటే దానికి మీరు జవాబు చెప్పాలి. మీరు చేసే ఈ దుశ్చర్యలు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని అన్నారు. మీరు హిందూ ధర్మస్తుల మనోభావాలు దెబ్బ తియ్యటమే కాకుండా, హిందూ దేవాలయాల పవిత్రతను అపహాస్యం చేస్తున్నారు. దీనిని నేను జనసేన తరపున ఖండిస్తున్నామని అన్నారు. దేవస్థానం ఏవో గారు, మంత్రి గారు హిందువులకు క్షమాపణ చెప్పి అదే విధముగా వారి పదవులకు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని జనసేన నాయకులు సి. కృష్ణయ్య గారు కోరారు.

## నిరుపేద కుటుంబానికి జనసేన సాయం : జగ్గయ్యపేట జనసేన బాడిశ మురళీకృష్ణ



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో నివసిస్తున్నటువంటి నిరుపేద కుటుంబం పల్లపు శ్రీను రిక్షా తొక్కుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూన్నారు. ప్రమాదవశాత్తు ఒక ఆక్సిడెంట్ లో తన కాలికి పెద్ద గాయమై నడవలేని స్థితిలో ఉండటం వలన కుటుంబం గడవటం చాలా కష్టమైన పరిస్థితిలో ఉండటంతో ఈ విషయాన్ని గమనించిన గండ్రాయి గ్రామానికి చెందిన జనసేన నాయకులు పొట్లకాయల నాగయ్య ఆ కుటుంబాన్ని దత్తత తీసుకొని గత మూడు నెలలుగా వారికి నిత్యావసరవస్తువులు అందిస్తున్న క్రమంలో ఈ రోజు కూడా నాగయ్య ఆధ్వర్యంలో సరుకుల పంపిణీలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ అతన్ని పరామర్శించి మురళీకృష్ణ చేతులు మీదుగా వారికీ 25 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడ నిత్యవర సరుకులు, కూరగాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


జన స్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl